# యేసు రాజుగా ఉన్న దేవుని రాజ్యము

## (The Kingdom of God with Jesus as King)

### ఉపోద్ఘాతము

ఒక క్రైస్తవుని కంటే ఎక్కువగా ఉండే ఒక గుంపు యొక్క అర్థాన్ని స్పష్టంగా వ్యక్తపరచడానికి "సంఘము" అనేది గుర్తించే పదజాల అవకాశమైయున్నది. క్రైస్తవ్యమని పిలువబడేదానిని "సమకూర్చడానికి" (to house) వాడబడేదే సంఘము అనే పదం. నా భావమేమిటంటే; ఒకవేళ ఎవరైనా నీవు క్రైస్తవుడివా? అని అడిగితే అప్పుడు స్పందనను మనం ఇలా వినవచ్చు; అవును, నేను చర్చికి వెళ్తాను. ఎక్కడికి వెళ్తావు? నేను మెయిన్ రోడ్డులో మలుపు దగ్గరున్న చర్చికి వెళ్తాను. ఇప్పుడు మీరు ఇలా అడగవచ్చు: నేను ఈ తలంపులను ఎక్కడ నుండి పొందాను. నేను వాటిని డిక్షనరీ నుండి పొందాను. మంచిది, అవి వాటి అర్థాలను ఎక్కడ పొందాయి? ప్రజలు పద జాలాలను వాడిన మరియు వాడుచున్న తీరు నుండి పదాల అర్థాలను డిక్షనరీలను తయారుచేసిన ప్రజలు పొందారు. అయినప్పటికి, తర్వాత ప్రశ్న తప్పకుండా ఇలా ఉంటుంది; మనం వాడే పదాల కొరకైన అర్థాన్ని ప్రజలు ఎక్కడ నుండి పొంది యున్నారు?

ఒక నాలుగు సంవత్సరాల పాప తన తల్లిని ఇలా అడిగింది, "అమ్మా! అదేమిటి?" "ఇది స్ట్రాబెర్రీ" తన తల్లి గనుక అనుమతిస్తే ఆ చిన్న పాప వెంటనే తాను తెలుసుకునే విషయాలను భద్రపరచుకునే చోట, దాని పదార్థ రూపం, కొలత, రంగు, వాసన మరియు రుచిని జ్ఞాపకం ఉంచుకుంటుంది. "ఇదేమిటి" అనేది సత్వమీమాంస ప్రశ్న (ontological question). సత్వమీమాంస అనేది ఉనికిలో ఉన్న వాటి యొక్క స్వభావము మరియు వాటి యొక్క బంధాన్ని గూర్చి తెలిపేది. ఒక చిన్న పిల్లవాడు తన తండ్రితో పాటు మెయిన్ రోడ్డులో నడుస్తుండగా మలుపు దగ్గరకు రాగానే, అతడు అడుగుతాడు; "నాన్నా, ఇదేమిటి?" "ఇది ఒక చర్చి" తరువాత ప్రశ్న, "మనం లోపలికి చూడవచ్చా?" "వచ్చే ఆదివారం చూడవచ్చు." తండ్రి సగం వాగ్దానం చేస్తున్నాడు.

ఆ మరుసటి ఆదివారం తండ్రి పార్కింగ్ చేసే చోటికి కారును నడిపిస్తుండగానే, ఆ పిల్లవాడు తన చెల్లితో గర్వంగా ఇలా అంటున్నాడు, "అదే చర్చి." అప్పుడు ఆమె అడుగుతుంది, "ఓహో, నీకెలా తెలుసు?" "నాకు నాన్న చెప్పాడు." అప్పుడు ఆమె "అయితే నువ్వు చాలా తెలివైనవాడివే" అంటుంది. "చర్చి అంటే ఏమిటి?" తన అన్నయ్య ఇలా అన్నాడు, "నాకు తెలీదు, మనం లోపలి కెళ్లాక చూద్దాం."

వారు ఇంటికి వచ్చిన తర్వాత ఆ కుటుంబం భోజనం ముగిస్తుండగా, తల్లి ఒక క్రొత్త పదార్థాన్ని ఇవ్వడం చూసి, ఆ పిల్లవాడు తన తల్లిని చాలా ఆశ్చర్యముగా అడిగాడు; "ఇదేమిటి?" అంతే ఆశ్చర్యముగా, నాలుగు సంవత్సరాల పాప గర్వంగా వివరిస్తుంది, "అవి స్ట్రాబెర్రీలు." ఒక చిన్న బాబు మరియు చిన్న పాప "స్ట్రాబెర్రీ అంటే ఏమిటో, చర్చి అంటే ఏమిటో" వాటిని వారెలా తెలుసుకున్నారో చెప్పే కథ ఇది. అమ్మకు నాన్నకు సమస్తము తెలిసియుండగా, తమ పిల్లలు క్రొత్తగా సంపాదించిన తెలివి పవిత్రంగా దాచబడుతుంది.

మరియు మనం ఇలా ప్రశ్నిస్తాము, "ఇదేమిటనేది ప్రజలు ఎలా తెలుసు కుంటారు?" ఈ ప్రశ్న జ్ఞాన మీమాంస (epistemology) విభాగానికి సంబంధించిన ప్రశ్న. వెబ్‌స్టర్ డిక్షనరీ ప్రకారం, తెలివి యొక్క స్వభావమును ఆధారాలను అధ్యయనం చేసే శాస్త్రం, ప్రత్యేకించి దాని అవధులను మరియు చెల్లుబాటును తెలుసుకోవడం.

అయితే మరి సంఘము అంటే ఏమిటి అనే సంగతిని గూర్చి ప్రజలెలా తెలుసు కున్నారు? సంఘాన్ని గూర్చి మరియు క్రైస్తవ్యాన్ని గూర్చి మనకు తెలిసిన సమస్తము లేదా తెలుసుకోబోతున్న సమస్తము బైబిల్లో వ్రాయబడింది, గనుక మనం వ్యాఖ్యాన శాస్త్రం (hermeneutics)లోనికి తప్పక ప్రవేశించాలి. ఇది వ్యాఖ్యాన సూత్రాల అధ్యయనం. అందుకే "ఒక వృత్తాంతమును చదవడమెలా" అనే పేరుతో అపొస్తలుల కార్యముల అధ్యయనంలో ఒక పాఠాన్ని చేర్చాము. నేడు ప్రపంచంలో అనేక రకాల సంఘాలు ఉండటానికి కారణమేమిటంటే, కొంత మంది బైబిలు బోధకులు మరియు బైబిల్ని ప్రకటించువారు తాము "ఇంటి దగ్గర చేయాల్సిన పని"(home work)ని చేయలేదు. బైబిలు వ్యాఖ్యాన సూత్రాలను అన్వయించడానికి వారు సమయాన్ని తీసుకోరు మరియు కష్టపడరు. దేవుని యొద్దకు వెనక్కి తీసుకు వచ్చే క్రీస్తు రాజ్యంలో ఉండాలని ఆసక్తి గల క్రైస్తవులు రూపాంతరపు అధ్యయనమును నేర్చుకోవాలని కోరుకుంటారు (1 కొరింథీ. 15:24; రోమా 12:2). "సంఘమనగా ఏమిటి?" అనే దానిని గూర్చి దేవుని మాటలను మనం వినుట వలన క్రొత్త మనస్సును పొందుతాము.

"సంఘ"మనగా ఏమిటో తెలుసుకోవడానికి బైబిల్లో ఉన్న "గుర్తించే పదజాల అవకాశము" యొక్క వివరణాత్మక అధ్యయనాన్ని మనం ఈ పాఠాల వరుసలో తర్వాత చూద్దాం. దయచేసి 2వ భాగం, తొమ్మిదవ పాఠాన్ని మరియు 4వ భాగం, మూడవ పాఠాన్ని చూడండి. మొదట దేవుని రాజ్యము లేదా మత్తయి ఉపయోగించినట్లుగా పరలోక రాజ్యము అనే పదాన్ని మనం తప్పక అర్థం చేసికోవాలి. ఈ పదజాలములు మత్తయి మరియు లూకాల చేత పర్యాయపదాలుగా వాడబడ్డాయని అర్థం చేసుకోవ డానికి ఎక్కువగా వెదకనవసరం లేదు. దయచేసి మత్తయి 4:17; 5:5ను, లూకా 4:43; 6:20తో సరిపోల్చండి.

"సంఘము" అనే పదం యొక్క అధ్యయనానికి ముందు దేవుని రాజ్యము యొక్క అధ్యయనాన్ని చేయడానికి కారణమేమిటంటే పదం యొక్క అర్థాన్ని తెలుసుకోవడమే. సంఘము

అనే పదం"ఎక్లెసియా" (ekklesia) అనే గ్రీకు పదం నుండి తర్జుమా చేయబడింది. ఇది రెండు పదాల సముదాయం: "ఎక్" - "బయటికి" మరియు "క్లెసిస్"-"పిలుచుట." దాదాపు బైబిలును చదివే ప్రతి వ్యక్తికి సంఘము అనే ఈ పదాన్ని గూర్చిన నిర్వచనం తెలుసు; అయినా సరే, సంఘము అనే ఈ పదము ఏమి సూచిస్తుందో మనం ఆలోచించాల్సిన అవసరత ఉంది. ప్రాథమి కంగా, దీని అర్థమేమిటంటే, సమాజము (assembly). అపొ. కార్య. 19:39లో ఉన్న సందర్భమందు ఇది వాడబడింది.

ఎక్లెసియా అనేది సాధారణంగా యేసుక్రీస్తు యొక్క ఎక్లెసియా -సంఘముగా తర్జుమా చేయబడింది. లోక రాజ్యంలో ఆదామునందున్న ప్రజలతో ఆయన తన సంఘాన్ని కట్టును (యోహాను 18:36). సంఘము అనే పదాన్ని చర్చించుకోవడానికి తప్పకుండా రెండు సంగతు లుండాలి. ప్రజలు పిలుపును పొందినప్పుడు వారెక్కడున్నారో అనేది ఒకటి. ప్రజలు పిలుపును అంగీకరించిన తర్వాత వారెక్కడుంటారో అనేది మరొకటి. రాజైన అగ్రిప్ప నొద్దకు వ్యక్తిగతంగా పౌలు పిలువబడినప్పుడు అతడు ఈ రెండు సంగతులను స్థాపించాడు. యేసు పౌలుతో అన్నాడు;

> *నేను ఈ ప్రజల వలనను అన్యజనుల వలనను హాని కలుగకుండ నిన్ను కాపాడెదను; వారు చీకటిలో నుండి వెలుగులోనికిని సాతాను అధికారము నుండి దేవుని వైపుకును తిరిగి, నా యందలి విశ్వాసము చేత పాపక్షమాపణను, పరిశుద్ధ పరచబడినవారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరచుటకై నేను నిన్ను వారి యొద్దకు పంపెదనని చెప్పెను.* *అపొ. కార్య. 26:18*

ఈ ఆజ్ఞను నెరవేర్చు నిమిత్తం పౌలు ఎఫెసు వంటి స్థలాలకు వెళ్లాడు.

> *తరువాత అతడు సమాజమందిరములోనికి వెళ్లి ప్రసంగించుచు, దేవుని రాజ్యమును గూర్చి తర్కించుచు, ఒప్పించుచు, ధైర్యముగా మాటలాడుచు మూడు నెలలు గడిపెను.*
> *~. కార్య. 19:8*

దేవుని రాజ్యము యొక్క వర్తమానములో విధేయతతోకూడిన విశ్వాసాన్ని వృద్ధిపరచుకున్న ప్రజలు ఎఫెసులో క్రీస్తు సంఘముగా కొరింథులో దేవుని సంఘముగా మారిరి (అపొ. కార్య. 20:17; 1 కొరింథీ. 1:2). వారు కొలొస్సయిలో నున్న క్రైస్తవుల వలె అంధకార రాజ్యము నుండి దేవుని రాజ్యములోనికి బదిలీ అయ్యారు (కొలొస్స. 1:12,13). "సంఘము" అనే పదము కేవలం ఈ రెండు రాజ్యముల సందర్భంలో మాత్రమే గ్రహించబడగలదు. ఒకటి దేవుని యొక్కయు మరియు క్రీస్తు యొక్కయు రాజ్యము (ఎఫెసీ. 5:5). మరొకటి, ఈ సమయంలో భూమి మీద జీవిస్తున్న చాలా మంది దేవుని పిల్లలున్న సాతాను రాజ్యము (ఎఫెసీ. 2:1-3). వారెక్కడికి సంబంధించిన వారో అక్కడికి వారంతా తిరిగి వెనక్కి రావాలని దేవుడు కోరుతున్నాడు (లూకా 18:15-17; 1 తిమోతి 2:3,4).

దేవుని రాజ్యాన్ని గూర్చిన పని చేయగలుగు దృష్టిని మనం పొందునట్లు సహాయ పడటానికి ఈ క్రింద ఉన్న లేఖనాలు మనకు ఉపయోగపడతాయి. ఈ లేఖనాలు దేవునివాక్కువలె అంగీకరించబడినప్పుడు, సంఘము అనే పదాన్ని అర్థం చేసుకోవడంలో ఏ సమస్యా ఉండదు. మనం దేవుని రాజ్యంలో ఉండాలని కోరుతున్నాము. ఒక సంఘం మరొక సంఘముకంటె మంచిదని కొంత మంది వాదిస్తారు, కాని యేసు రాజుగా పరిపాలిస్తున్న రాజ్యంవలెనె సాతాను రాజ్యము కూడా మంచిదని ఎవరూ వాదించరు (అపొ. కార్య. 2:26). ప్రభువు సంఘము దేవుని రాజ్యానికి మరియు క్రీస్తు రాజ్యానికి సంబంధించినదని తెలుసుకోకపోతే మనం ప్రభువు సంఘాన్ని అర్థం చేసుకోలేము.

**1. రాజ్యమును ప్రకటించుట.**

**లూకా 4:43.** ఆయన-నేనితర పట్టణములలోను దేవుని రాజ్యసువార్తను ప్రకటింప వలెను; ఇందునిమిత్తమే నేను పంపబడితినని వారితో చెప్పెను.

**లూకా 8:1.** వెంటనే ఆయన దేవుని రాజ్యసువార్తను తెలుపుచు, ప్రకటించుచు ప్రతి పట్టణములోను ప్రతి గ్రామములోను సంచారము చేయుచుండగా.

**లూకా 9:2.** దేవుని రాజ్యమును ప్రకటించుటకును రోగులను స్వస్థపరచుటకును వారినంపెను.

**లూకా 9:11.** జనసమూహములు అది తెలిసికొని ఆయనను వెంబడింపగా, ఆయన వారిని చేర్చుకొని, దేవుని రాజ్యమును గూర్చి వారితో మాట్లాడుచు, స్వస్థత కావలసిన వారిని స్వస్థపరచెను.

**లూకా 9:60.** అందుకాయన-మృతులు తమ మృతులను పాతి పెట్టుకొన నిమ్ము; నీవు వెళ్లి దేవుని రాజ్యమును ప్రకటించుమని వానితో చెప్పెను.

**లూకా 16:16.** యోహాను కాలము వరకు ధర్మశాస్త్రమును ప్రవక్తలును ఉండిరి; అప్పటి నుండి దేవుని రాజ్యసువార్త ప్రకటించబడుచున్నది; ప్రతివాడును ఆ రాజ్యములో బలవంతముగా జొరబడుచున్నాడు.

**2. రాజ్యసువార్త వినువారి యొద్దకు రాజ్యము వచ్చును.**

**లూకా 9:27.** ఇక్కడ నిలిచియున్న వారిలో కొందరు దేవుని రాజ్యమును చూచువరకు మరణము రుచిచూడరని నేను మీతో నిజముగా చెప్పుచున్నాననెను.

**లూకా 10:9.** అందులోనున్న రోగులను స్వస్థపరచుడి -దేవుని రాజ్యము మీ దగ్గరకు వచ్చియున్నదని వారితో చెప్పుడి.

**లూకా 10:11.** మీరు దాని వీధులలోనికి పోయి-మా పాదములకు అంటిన మీ పట్టణపు ధూళిని కూడా మీ యెదుటనే దులిపివేయుచున్నాము; అయినను దేవుని రాజ్యము సమీపించియున్నదని తెలిసికొనుడని చెప్పుడి.

**లూకా 11:20.** అయితే నేను దేవుని వ్రేలితో దయ్యములను వెళ్లగొట్టుచున్న యెడల నిశ్చయముగా దేవుని రాజ్యము మీ యొద్దకు వచ్చియున్నది.

**లూకా 19:11.** వారు ఈ మాటలు వినుచుండగా తాను యెరూషలేమునకు సమీపమున ఉండుటవలనను, దేవుని రాజ్యము వెంటనే అగుపడునని వారు తలంచుటవలనను, ఆయన మరియొక ఉపమానము చెప్పెను.

**లూకా 21:31.** అటువలె మీరు ఈ సంగతులు జరుగుట చూచినప్పుడు దేవుని రాజ్యము సమీపమాయెనని తెలిసికొనుడి.

**లూకా 22:16.** అది దేవుని రాజ్యములో నెరవేరు వరకు ఇక ఎన్నడును దాని భుజింపనని మీతో చెప్పుచున్నానని వారితో చెప్పి.

**లూకా 22:18.** ఇక మీదట దేవుని రాజ్యము వచ్చు వరకు నేను ద్రాక్షారసము త్రాగనని మీతో చెప్పుచున్నాననెను. అపొస్తలుల కార్యములు 1 మరియు 2 అధ్యాయాలు చూడండి.

**3. దేవుని రాజ్యన్ని పొందలేకపోయిన ప్రజలు.**

**లూకా 8:10.** ఆయన-దేవుని రాజ్యమర్మములెరుగుట మీకు అనుగ్రహింపబడియున్నది; ఇతరులైతే చూచియు చూడకయు, వినియు గ్రహింపకయు ఉండునట్లు వారికి ఉపమాన రీతిగా (బోధింపబడుచున్నవి). వీరు యేసు ఉపమానములను స్వీకరించలేక పోయిన ప్రజలు.

**లూకా 9:62.** యేసు-నాగటి మీద చెయ్యిపెట్టి వెనుకతట్టు చూచువాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడుకాడని వానితో చెప్పెను. దేవుని రాజ్యంలో నిత్యమూ ఆయనకు బిడ్డగా ఉండే గురితో తమ విశ్వాసాన్ని కోల్పోయే ప్రజలు వీరే.

**లూకా 13:28.** అబ్రాహాము ఇస్సాకు యాకోబులను సకల ప్రవక్తలును దేవుని రాజ్యములో ఉండుటయు, మీరు వెలుపలికి త్రోయబడుటయు, మీరుచూచునప్పుడు మీరు ఏడ్పుచు పండ్లుకొరుకుదురు. వీరు దేవునికొరకు ఫలము ఫలించేలా ఇశ్రాయేలీ యులను నడిపించని యూదా నాయకుల సమూహము. మత్తయి 21: 33-46.

**లూకా 14:15.** ఆయనతో కూడ భోజన పంక్తిని కూర్చుండిన వారిలో ఒకడు ఈ మాటలు విని -దేవుని రాజ్యములో భోజనము చేయువాడు ధన్యుడని ఆయనతో చెప్పగా ఈ జీవితంలో ఇతర విషయాలతో ఖాళీ లేకుండా తలమునకలైన వారు విందుకు పిలువబడరు. 14:16-24 మరియు లూకా 9:60 చూడండి, అందుకాయన -మృతులు తమ మృతులను పాతిపెట్టుకొననిమ్ము; నీవు వెళ్లి దేవుని రాజ్యమును ప్రకటించుమని వానితో చెప్పెను.

**లూకా 17:21.** ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది గనుక, ఇదిగో యిక్కడనని, అదిగో అక్కడనని చెప్ప వీలుపడదని వారికి ఉత్తరమిచ్చెను. యేసుక్రీస్తు రాజుగా ఉన్న దేవుని రాజ్యమందలి "లోపలి నుండి బయటకు" అనే దృక్పథాన్ని గ్రహించలేని ప్రజలు వీరే.

**లూకా 18:17.** చిన్న బిడ్డవలె దేవునిరాజ్యము అంగీకరింపనివాడు దానిలో ఎంతమాత్ర మును ప్రవేశింపడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను. రాజ్యములోని జీవితాన్ని నేర్చుకునే వారుగా తమ్మును తాము తగ్గించుకోలేని ప్రజలను ఇది సూచిస్తుంది.

**లూకా 18:24-25.** యేసు అతని చూచి -ఆస్తిగలవారు దేవుని రాజ్యములో ప్రవేశించుట ఎంతో దుర్లభము. ధనవంతుడు దేవుని రాజ్యములో ప్రవేశించుట కంటె సూది బెజ్జములో ఒంటె దూరుట సులభమని చెప్పెను.

**4. దేవుని రాజ్యాన్ని అంగీకరించిన ప్రజలు లేదా అంగీకరించ గలిగిన ప్రజలు.**

**లూకా 6:20.** అంతట ఆయన తన శిష్యుల తట్టు పారచూచి ఇట్లనెను-బీదలైన మీరు ధన్యులు, దేవుని రాజ్యము మీది. ఆత్మ విషయమై దీనులైనవారు మరియు సాధారణంగా భౌతిక విషయాలలో దీనులైనవారు రాజ్యమును వెదకుతారు.

**లూకా 13:29.** మరియు జనులు తూర్పునుండియు పడమటనుండియు ఉత్తరము నుండియు దక్షిణము నుండియు వచ్చి, దేవుని రాజ్యమందు కూర్చుందురు. ఇప్పుడు అన్యులు దేవుని రాజ్యంలోనికి ప్రవేశించే అవకాశాన్ని కలిగియున్నారు.

**లూకా 16:16.** యోహాను కాలము వరకు ధర్మశాస్త్రమును ప్రవక్తలునుఉండిరి; అప్పటి నుండి దేవుని రాజ్య సువార్త ప్రకటింపబడుచున్నది; ప్రతివాడును ఆ రాజ్యములో బలవంతముగా జొరబడుచున్నాడు. ఒక క్రైస్తవుని జీవితంలోకి తమ్మును తాము ప్రవేశింపజేసుకొను ప్రజలు వీరే.

**లూకా 17:20.** దేవుని రాజ్యమెప్పుడు వచ్చునని పరిసయ్యులు ఆయన నడిగినప్పుడు ఆయన -దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు.

**లూకా 17:21.** ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది గనుక, ఇదిగో యిక్కడనని, అదిగో అక్కడనని చెప్ప వీలుపడదని వారికి ఉత్తరమిచ్చెను. ఆత్మీయ జన్మ నుండి భౌతిక మరణం వరకు క్రొత్త నిబంధనను స్వీకరించు ప్రజలు రాజ్యము వారిలోనే కలిగియుంటారు.

**లూకా 18:16.** అయితే యేసు వారిని తన యొద్దకు పిలిచి -చిన్న బిడ్డలను ఆటంకపరచక వారిని నా యొద్దకు రానియ్యుడి, దేవుని రాజ్యము ఈలాటి వారిది. చిన్న పిల్లలు (చిన్న ప్రజలు) క్రైస్తవులు (పెద్ద ప్రజలు) దేవుని రాజ్యములోని పౌరులుగా మాదిరిగలవారైయున్నారు.

**5. యేసు రాజుగా ఉన్న రాజ్యములోని స్వభావము మరియు ఆశీర్వాదము.**

**లూకా 7:28.** స్త్రీలు కనిన వారిలో యోహానుకంటె గొప్ప వాడెవడును లేడు. అయినను దేవుని రాజ్యములో అల్పుడైన వాడు అతనికంటె గొప్పవాడని మీతో చెప్పుచున్నాను.

**లూకా 8:1.** వెంటనే ఆయన దేవుని రాజ్యసువార్తను తెలుపుచు, ప్రకటించుచు, ప్రతి పట్టణములోను ప్రతి గ్రామములోను సంచారము చేయుచుండగా. పండ్రెండు మంది శిష్యులును... ఆయనతో కూడ ఉండిరి.

**లూకా 8:10.** ఆయన -దేవుని **రాజ్యమర్మము లెరుగుట** మీకు అనుగ్రహింపబడియున్నది; ఇతరులైతే చూచియుచూడకయు, వినియుగ్రహింపకయు ఉండునట్లు వారికి ఉపమాన రీతిగా (బోధింప బడుచున్నవి).

**లూకా 9:62.** యేసు-నాగటిమీద చెయ్యిపెట్టి వెనుకతట్టు చూచువాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడుకాడని వానితో చెప్పెను. మన మరణం వరకు లేదా యేసు వచ్చేంత వరకు మన సేవ ద్వారా నమ్మకస్థులైన క్రైస్తవులు దేవుని రాజ్యానికి పాత్రులు, అప్పటికీ, "క్రీస్తునందలి" ఆశీర్వాదము యొక్క కృప ద్వారా మాత్రమే ఇది సాధ్యమవు తుంది.

**లూకా 12:31.** మీరైతే ఆయన రాజ్యమును వెదకుడి; దానితో కూడ ఇవి (ప్రాథమిక అవసరతలు) మీ కనుగ్రహింపబడును.

**లూకా 13:18.** ఆయన -దేవుని రాజ్యము దేనిని పోలియున్నది? దేనితో దానిని పోల్తును? క్రైస్తవులు ఉప్పు మరియు వెలుగుగా మారతారు.

**లూకా 13:20.** మరల ఆయన-దేవుని రాజ్యమును దేనితో పోల్తును? క్రైస్తవులు దేవుని రాజ్యము యొక్క సమాజం ద్వారా చొచ్చుకొనిపోతారు.

**లూకా 14:15.** ఆయనతో కూడా భోజన పంక్తిని కూర్చుండిన వారిలో ఒకడు ఈ మాటలువిని **-దేవునిరాజ్యములో భోజనము చేయువాడు** ధన్యుడని ఆయనతోచెప్పగా

**లూకా 17:21.** ఎందుకనగా ఇదిగో **దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది** గనుక,ఇదిగో యిక్కడనని, అదిగో అక్కడనని చెప్ప వీలుపడదని వారికి ఉత్తరమిచ్చెను.

**లూకా 18:29,30.** ఆయన-దేవుని రాజ్యము నిమిత్తమై యింటినైనను భార్యనైనను అన్నదమ్ముల నైనను తలిదండ్రులనైనను పిల్లలనైనను విడిచిపెట్టినవాడెవడును, **ఇహమందు చాల రెట్లును పరమందు నిత్యజీవమును పొందకపోడని** నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనెను.

**లూకా 22:16.** అది దేవుని రాజ్యములో నెరవేరువరకు ఇక ఎన్నడును దాని భుజింపనని మీతో చెప్పుచున్నానని వారితో చెప్పి...

**లూకా 22:18.** ఇక మీదట దేవుని రాజ్యము వచ్చు వరకు నేను ద్రాక్షారసము త్రాగనని మీతో చెప్పుచున్నాననెను. వారంలో ప్రతి మొదటి రోజున సిలువపై యేసు మరణము నందు ఆయనతో క్రైస్తవులు సహవసిస్తారు.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1 ఇప్పటికీ మన జ్ఞాపకంలో పొందుపరచబడియున్న ప్రాథమిక విధానం (స్కూలుకు వెళ్లక ముందు నేర్చుకున్న విధానం) అనేది సానుకూలంగా నేర్చుకోవడం ద్వారా సంపూర్తి చేయబడింది. మనం చదవలేము గనుక మనం చూసి వింటాము. సంఘమనగా ఏమిటో మనం మొదట ఎలా తెలుసుకున్నాం?

2. మన తలిదండ్రులు అర్థం చేసుకున్న గుర్తించే పదజాలాలు గనుక కేవలం సానుకూలంగా నేర్చుకోవడాన్నిబట్టి పొందియుంటే, మనం ఏ మాత్రం "సంఘ మనగా ఏమిటో" తిరిగి నేర్చుకోము, మనం కూడా మన తాతలు, నానమ్మలు చూసిన సంఘదృష్టినే కలిగియుంటాము. వారు గనుక రాజ్యము లేని సంఘ దృష్టిని కలిగియుంటే, మనం సరైన పదజాలాన్ని మరియు దృష్టిని పొందడానికి మనం ఏం చేయాల్సి వస్తుంది?

3. సత్వ మీమాంసను (ontological learning) నేర్చుకునే మన స్థాయి జ్ఞాన మీమాంస నేర్చుకొను మన విధానంపై ఆధారపడిఉంటుంది. బైబిలు నేర్చు కోవడం అనేది వ్యాఖ్యానమును నేర్చుకొను స్థాయికి సంబంధించినది. మనం సాహిత్యాన్ని చదవడం ద్వారా నేర్చుకుంటాం. బైబిలు సాహిత్యం దేవుని వాక్యమై యున్నది గనుక, "క్రైస్తవుడు రూపాంతరముచెందు నేర్చుకొనే విధానాన్ని ఎలా చేస్తాడు"?

4. సంఘము అనే పదం యొక్క మూల అర్థం ఏమిటి?

5. బైబిలులో సంఘము అనే పదం వాడబడినట్లుగా ఆ పదాన్ని సరిగా వాడటానికి దేవుని రాజ్యము కాకుండా, మనం తెలుసుకోవాల్సిన మరొక రాజ్యము ఏమిటి?

6. యేసు తన సంఘాన్ని కట్టడానికి ఏమి ప్రకటించాడు?

7. యేసు, ఇశ్రాయేలులో ఉన్నప్పుడు దేవుని రాజ్యము ప్రజల దగ్గరకు ఎలా వచ్చెను?

8. యేసు తాను ప్రకటించిన రాజ్యాన్ని స్వీకరించని ప్రజలను గూర్చి ఆయన పలు పరిశీలనలను చేసాడు. తరగతి చర్చ కోసం దయచేసి మూడు కారణాలను పేర్కొనండి.

9. యేసు రాజ్యములోనికి ప్రవేశించి నిత్యత్వంలో దేవుని రాజ్యము వైపుకు చేరే మనలో ఉన్న వారిని గూర్చి యేసు ప్రేమగా మాట్లాడాడు. రాజ్యమందు కనబడే మూడు రకాల ప్రజలను దయచేసి పేర్కొనండి.

10. రాజ్యము బోధించబడటాన్ని బట్టి పిల్లలు ఎందుకని మార్చబడక్కరలేదు?

11. యేసు మనకు బోధించక ముందు బయల్పరచబడని రాజ్య మర్మములు నేడు ప్రజలకు అనేకమైనవి బయల్పరచబడ్డాయి. దేవుని రాజ్యములో నుండి అతడు మర్మాన్ని బయటకు తీసుకురావడానికి ఉపయోగించిన ఒక సాహిత్యపర సాధనం ఏమిటి?

12. ఒక క్రైస్తవుడు దేవుని రాజ్యములోనికి చొచ్చుకొనిపోవడం అనేది ఏ భావంలో చెప్పబడింది?

13. దేవుని రాజ్యము ఆత్మీయమైనది గనుక, "రాజ్యములో భోజనము చేయడం" అంటే వరి ధాన్యము నుండి తయారుచేయబడిన భోజనము అని అర్థం కాదు. దయచేసి ఈ పదజాలానికి సంబంధించి మీ అవగాహనను తెలియజేయండి.

14. మన ప్రాథమికమైన భౌతిక అవసరతలు తీర్చబడతాయని క్రైస్తవులుగా మనం ఎలా నమ్మగలము?